

## నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

**నకిలి వీసాలతో మోసాలకు పాల్పడితే పీడీయాక్ట్ నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు , 03 కేసులు నమోదు**

రాజన్న సిరిసిల్ల, మే 26, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై శనివారం రోజున సాయంత్రం సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా టీమ్ లగా మిగతా 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, మే 27, 2024 పేజీలు : 07



# వానాకాలం సాగుకు సిద్ధం!



## జిల్లాలో 2,35,866 ఎకరాల్లో పంటల సాగు

## ప్రారంభమైన రోహిణి కార్తె

రాజన్న సిరిసిల్ల, మే 25, (ప్రజాజ్యోతి): మరి కొద్ది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతోంది. జిల్లాలో వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే కురిసిన వానలకు రైతులు వేసవి దుక్కులు దున్నిపొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. వానకాలం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ముందు జాగ్రత్తగా వ్యవసాయ శాఖ అధికారులు కార్యచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే జిల్లాలో కురిసిన అకాల వానలతో అన్నదాతలు భూములు చదును చేయడంలో నిమగ్నం -అయ్యారు. వానాకాలం సాగు గత ఏడాది కంటే ఈసారి ఇంకా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు ఏ మేరకు అవసరమవుతాయనేది అధికారులు కార్యాచరణ రూపొందించారు. సిరిసిల జిల్లాలో వరి కోతలు ముగిశాయి. ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు చేరాయి. మరో పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు ముగుస్తాయి. జిల్లాలో వానాకాలం పంటల సాగు ప్రణాళికను వ్యవసాయశాఖ ఖరారు చేసింది. జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో 2,35,866 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అంచనా వేశారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయనే అంచనాలతో రైతులు వానాకాలంలో వరి సాగుకు ప్రాధాన్యతనిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం, పంటలపై కథనం..

**1.82 లక్షల ఎకరాల్లో వరి సాగు..**

వానాకాలం సీజన్ సాగు పై వ్యవసాయ అధికారులు, పోలీసులు, డీలర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.35 లక్షల ఎకరాల్లో పంటల సాగు చేయనున్నారు. వరి 1,82,000 మిగతా 2లో..

## ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం

- ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు
- ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన, ప్రతిపాదనలకు శ్రీకారం
- పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు

రాజన్న సిరిసిల్ల, మే 26, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే ప్రపథమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి ప్రభుత్వం జనవరిలో ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు.. ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది. జిల్లాలోని ట్రాన్స్ జెండర్ లకు మంచి అవకాశాలు అందించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అనంతరం ఫీబ్రవరి మాసంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో మిగతా 2లో..



## గాలివాన బీభత్సానికి రూ.15 లక్షల నష్టం

**యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ**

**జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ**



కోరుట్ల, ప్రజా జ్యోతి మే 26: గాలివాన బీభత్సానికి పడిపోయిన విద్యుత్ స్తంభాలు, నియంత్రికలను జగిత్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ, మెటుపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ పెందోట తిరుపతి ఆదివారం పరిశీలించారు. సకాలంలో స్పందించి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా, రాత్రి వరకు విద్యుత్ సరఫరా పునరుద్దరణ చేసిన అధికారులు, మిగతా 2లో..

# నాకాలం సాగుకు సిద్ధం!

మొదటిపేజీ తరువాయి..

ఎకరాలు, 50 వేల ఎకరాల్లో –పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ రెండు పంటలే అత్యధికంగా 2,32,295 –ఎకరాల్లో సాగవుతుండగా మిగతా అన్ని పంటలు కలిపి కేవలం 3,671 ఎకరాల్లో మాత్రమే సాగవుతాయని వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ముగింపు దశకు చేరింది. రైతులు పేడను పొలాలకు తరలించడం, సేంద్రియ ఎరువులు చల్లుకోవడం, వేసవి దుక్కులు దున్నకాలు మొదలయ్యాయి. ఈ సారి తొలకరి జల్లులు ముందుగానే పడుతాయని అంచనా వేస్తున్నారు. తొలకరి పలకరించగానే వాకాకాలం సీజన్ మొదలవుతుంది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రోహిణి కార్తె ఈనెల 25న శనివారం ప్రవేశిస్తుంది. వానాకాలం సీజన్ రోహిణీ కార్తెతో మొదలవుతోంది. రుతుపవనాల చల్లని కబురు అప్పుడే దరి చేరుతోంది. జిల్లాలో సాగు విస్తీర్ణం స్థిరంగా ఉంది. రైతాంగానికి అవసరమైన –ఎరువులు, విత్తనాల అవసరాలను ముందే గుర్తించి వ్యవసాయశాఖ సిద్ధం చేస్తుంది. సకాలంలో వర్షాలు కురిస్తే జిల్లా –రైతాంగం పసిడి పంటలను పండిస్తారు. ఈ వానాకాలంలో రైతులు తమకు నచ్చిన పంటను వేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. రైతులు లక్షణంగా ఆంక్షలు లేని సేద్యానికి శ్రీకారం చుట్టనున్నారు. పూర్తిస్థాయిలో ప్రణాళిక సిద్ధం: భీమ్యా నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ వ్యవసాయశాఖ ముందుగానే ప్రణాళిక సిద్ధం చేస్తుంది. జిల్లా వ్యాప్తంగా రైతులు వరి సాగుపైనే ఆసక్తి చూపుతున్నారు. –సమృద్ధిగా వానలు పడుతాయనే అంచనాల మధ్య భూగర్భ జలాలు అందుబాటులో ఉండడంతో వానాకాలంలో వరి సాగు –విస్తీర్ణం పెరుగుతుంది. పత్తితో పాటు ఇతర పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుంది. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేశాం. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాం.

# శ్రీ వేంకటేశ్వర ట్రేడర్స్ ఆధ్వర్యంలో జెఎస్డబ్ల్యూ సిమెంట్ పై అవగాహన



వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ట్రేడర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జెఎస్డబ్ల్యూ సిమెంట్ పై ఆ సంస్థ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సిబ్బంది మాట్లాడుతూ నిర్మాణ రంగాలలో జెఎస్డబ్ల్యూ సిమెంట్ ఎంతో ఉత్తమ మైనదని తెలిపారు. నిర్మాణాలకు జెఎస్డబ్ల్యూ సిమెంట్ వినియోగించినట్లయితే ఎక్కువ కాలం దృఢ సామర్థ్యం కలిగి వుంటాయని పేర్కొన్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా
పేరు ప్రఖ్యాతలు పొందిందని, ఇతర సిమెంటుల కన్నా ఎంతో ప్రత్యేకమైనదని, నాణ్యతా, పారదర్శకతతో సిమెంట్ తయారీ రూపు చెందిందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సౌత్ జోన్ హెడ్ జీ హరిప్రసాద్ రావు, స్టేట్ హెడ్ పవన్ మెహరోత్ర, ఏరియా సెల్ మేనేజర్ వేల్పుల రవి, సేల్స్ ఆఫీసర్ జడ మల్లేష్, టెక్నికల్ ఆఫీసర్ పెంట భరత్, శ్రీ వేంకటేశ్వర ట్రేడర్స్ అధినేత తీగల వేంకటేశ్వర్ రావు, సిబ్బంది ఉన్నారు.

# నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు

మొదటిపేజీ తరువాయి..

ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తంగలపల్లి మండలం సారాంపెల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్, రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బొండు అంజయ్య, గంబిరావుపేట్ మండలం నర్మల గ్రామానికి చెందిన ఓరగంటి రాములులపై 03 కేసులు నమోదు చేయడం జరిగిందని, నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్స్ విజిట్ వీసాల పై జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి ఇక్కడి నుండి గల్ఫ్ దేశాలకి పంపిస్తారని, అక్కడికి అప్పులు చేసి వెళ్లిన తరువాత కంపనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతున్నాయని తెలిపారు. అయితే ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారు నేరుగా పోలిసులకు పిర్యాదు చేస్తే ఆ పిర్యాదుపై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని, జిల్లాలో గత



సంవత్సరం 43 కేసులు ,ఈ సంవత్సరం 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. నకిలీ వీసాలు ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాల కోసం,ఉపాధి కోసం వెళ్ళే వారిని మోసం చేస్తే సదరు ఏజెన్సీల రద్దు కు సిఫారసు చేయడం తో పాటు వారి పై PD యాక్ట్ పెట్టడం జరుగుతుందన్నారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని,జిల్లాలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి, వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు గాను పోలీస్ శాఖ వారిని సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోస పోయిన, విదేశాలకు పంపిస్తా అని డబ్బులు తీసుకొని, పాస్పోర్ట్ తూసుకోని పంపకుండా మోసం చేసిన, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల కి సంబంధించిన సమాచారం ఉంటే సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం



మొదటిపేజీ తరువాయి

ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**వీ-హబ్ తో ఒప్పందం..**

ట్రాన్స్ జెండర్లకు సమాన అవకాశాల చట్టం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 25 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారి స్వయం ఉపాధి కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వీ–హబ్ తో ఒప్పందం చేసుకోవడం జరుగుతున్నది.

**పెట్రోల్ పంప్ ఏర్పాటుకు ఎన్.ఓ.సీ..**

ట్రాన్స్ జెండర్లు సమాజంలో మంచి అవకాశాలతో జీవించేందుకు.. అలాగే పునరావాసం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్.ఓ.సీ) ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు ఇక్కడ పెట్రోల్ పంప్ ను మంజూరు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం రెండో బైపాస్ లోని వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వి.వింగ్ పార్కులో వీటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యవేక్షణలో కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఈ కార్యక్రమాలు ఉన్నాయి.

**రూ. మూడు కోట్ల వ్యయం..**

పెట్రోల్ పంపు ను దాదాపు రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నారు. దీని నిర్మాణంతో ఈ పంప్ లో 15 మంది ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మరో పదిమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూజారి గౌతమి అవగాహన కార్యక్రమాలను ఇటీవల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. పెట్రోల్ పంప్ నిర్వహణ పై ట్రాన్స్ జెండర్ల కు త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి (నోడల్ ఆఫీసర్) లక్ష్మీరాజం ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**శాశ్వత ఉపాధికి మార్గం**

**బీ. మధుషా, సిరిసిల్ల**



జిల్లా అధికారులు మాకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇటీవల సమావేశం నిర్వహించారు. మాకు శాశ్వతంగా పని దొరుకుతుంది. ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంది. దీనిని సద్వినియోగం చేసుకుంటాం.

**ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాం..**

**పీ సుప్రియ, సిరిసిల్ల**




ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆద్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడంతో మేము ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఆత్మ విశ్వాసంతో ముందుకు
వెళ్లేందుకు మార్గం ఏర్పడింది. మిగితా ట్రాన్స్ జెండర్ల కు మేము మార్గదర్శకులుగా నిలుస్తాం.

**చట్టం స్ఫూర్తితో ముందుకు వెళదాం...**

**-లక్ష్మీరాజం , జిల్లా సంక్షేమ అధికారి(నోడల్ ఆఫీసర్)**

ట్రాన్స్ జెండర్ ల కోసం భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సమాన అవకాశాల చట్టం 2019 ప్రకారం జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.. వారి జెండర్ సెన్సిటివిటీని వారు ఆశించిన విధంగా నమోదు చేయడానికి వారి లింగ మార్పిడి విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వారికి ఐడి కార్డులు ఇష్యూ చేస్తున్నాము. అలాగే వారికి శాశ్వత ఉపాధి కోసం జనవరి లో ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గదర్శకత్వం లో వారిని శిక్షణకు కూడా పంపించడం జరుగుతుంది.

# గాలివాన బీభత్సానికి రూ.15 లక్షల నష్టం

మొదటిపేజీ తరువాయి..


సిబ్బందిని, సహకరించిన ప్రజల కు అభినందనలు తెలిపారు. శనివారం గాలివాన వలన విద్యుత్ శాఖకు సుమారు 15లక్షల నష్టం వాటిల్లింది మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట, భీమారం మండలం లోని వెంకట్రావుపేట, ఒడ్యాడ్, కథలాపూర్ మండలం గాంభీర్ పూర్, తాండ్రియాల్ గ్రామాల్లో పడిపోయిన పోల్లు పరిశీలించి యుద్ధప్రతిపదికన పునరుద్ధరణ పనులు ప్రారంభించడం జరిగిందని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. స్థానిక వినియోగదారులు, రైతులు సహకరించాలని, విద్యుత్ సమస్యలను వెంటనే స్థానిక అధికారులకు తెలిజేయాలని, వినియోగదారులు ఖచ్చితంగా విద్యుత్ భద్రతా పాటించాలని కోరారు. ఆయన వెంట కోరుట్ల రూరల్ ఏ డి ఈ రఘుపతి, అంబారిపేట ఏఇ భూమేశ్వర్, నవీన్, మేడిపల్లి సబ్ ఇంజనీర్ సతీష్, మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్, సిబ్బంది అశోక్ రెడ్డి, మిష్కిన్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు ఉన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా బండ్ల బోనాల పండుగా

**అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం**
**బోనమెత్తిన విశ్వబ్రాహ్మణులైన పురుషులు**

ఎల్లారెడ్డిపేట, మే 26 ప్రజా జ్యోతి -:వర్షాలు సమృద్ధిగా కురవాలి చెరువు కుంటలు నిండాలి పాడిపంట పిల్లా జెల్లా ను సల్లంగా చూడాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బండ్ల బోనాల పండగ ఆదివారం ఘనంగా జరిగింది, బండ్ల బోనాల సందర్భంగా గ్రామదేవతలైన పోచమ్మ , సార్గమ్మ , పెద్దమ్మ , మీదిప్యాట పోచమ్మ , నాయకమ్మ , శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఎల్లారెడ్డిపేట విశ్వబ్రాహ్మణ సంఘం లో సంఘం ఆద్వర్యంలో పసుపన్నం , బెల్లం అన్నం , పెరుగు అన్నం. వంటలు చేసి బోనం శుద్ధి చేసి బోనం అలంకరించి బోనం లో పెట్టి నలుగురు పురుషులు ఎత్తుకోవడం విశేషం వారిలో చందనం నిరంజన్ , చందనం గోపాల్ , తుమ్మనపల్లి సుధాకర్ , కాసార్ల స్వామి బోనం ఎత్తారు వారి తో పాటు కుమ్మరి సంఘం తరపున కుమ్మరులు కూడా మూడు రకాలుగా వంటలు చేసి బోనం శుద్ధి చేసి బోనం అలంకరించి కుమ్మరి సంఘం తరపున ఇద్దరు బస్వాపురం చంద్రం, దుంపేట ఆంజవ్వ బోనము ఎత్తి 40 ఎద్దుల బండ్లు ట్రాక్టర్ల ఎదుట ముందు వరుసలో గ్రామ దేవతలకు బోనం సమర్పించి గ్రామ ప్రధాన వీధుల గుండా పోచమ్మ గుడి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చేరుకుంటారు , అక్కడినుండి సద్ది ముద్దుల వాడ ఆంజనేయస్వామి గుడి అనంతరం బండ్ల బోనాల ఊరేగింపు ముగింపు పలుకుతారు , బండ్ల బోనాల ఊరేగింపు కన్నుల పండగ జరిగింది, బండ్ల బోనాల ఊరేగింపులో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓగ్గు బాలరాజు యాదవ్ రైతు చర్చ మండలి అధ్యక్షులు గుండాడి వెంకట్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, గుండాడి రాంరెడ్డి, రావుల మల్లారెడ్డి , పారిపెల్లి రాంరెడ్డి , పారిపెల్లి సంజీవరెడ్డి , నేవూరి సత్తిరెడ్డి. నేవూరి బాలయ్య గారి గోపాల్ రెడ్డి , సందుపట్ల భగవంత రెడ్డి , గడ్డం జితేందర్ , వివిధ కులాలకు చెందిన గ్రామస్తులు , రైతులు పాల్గొన్నారు,

## సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు నమ్మవద్దు
### కలెక్టర్ అనురాగ్ జయంతి




రాజన్న సిరిసిల్ల, మే 26, (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ సోషల్ మీడియా మాధ్యమాల్లో తన పేరిట వచ్చే తప్పుడు కథనాలను, +94755455869 గల ఫోన్ నెంబర్ నుండి వచ్చే మోసపూరిత వాట్సాప్ మేసేజ్ లను జిల్లా అధికారులు,సిబ్బంది, ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. జిల్లా కలెక్టర్ పేరిట మోసపూరిత మేసేజ్ లు, పలు తప్పుడు కథనాలు, వాట్సాప్, ఫేస్ బుక్ మరియు వివిధ సోషల్ మీడియాల్లో ప్రచారం అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, ప్రజలు వీటిని ఎవరూ నమ్మవద్దని అలాగే ఈలాంటి మేసేజ్ లు సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన సోషల్ మీడియా కన్వీనర్ గడ్డం మధుకర్



వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) ఆదివారం కలిశారు. 10 రోజుల సుదీర్ఘ పర్యటన అనంతరం దుబాయ్ నుండి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన స్వంత నియోజక వర్గానికి చేరుకున్నారు. శనివారం ఉదయం హైదరాబాదుకు చేరిన ఆయన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి సాయంత్రం వేములవాడకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) విదేశీ పర్యటన అనంతరం మొదటిసారిగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## 1981సంవత్సరం పదోతరగతి బ్యాచ్ గెట్ టూగెదర్ పార్టీ

జగిత్యాల అర్బన్, మే 26 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని పురానిపేట్ హైస్కూల్లో 1981వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు పదో తరగతి బ్యాచ్ అంబార్పేట్ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద గెట్ టూ గెదర్ పార్టీ చేసుకోవడం జరిగింది. 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో సాధక బాధకాలు ఉన్నత ప్రమాణాలు సాధించిన విజయాలు తీపి జ్ఞాపకాలు స్నేహ సంబంధాలు కుటుంబాల సంతోషాలు నెమరు వేసుకొని ఒక్కరికొక్కరు తమ అమూల్యమైన ఆలోచనాలు అనురాగాలు జరిగిన సంఘటనలను నెమరు వేసుకొంటు హాయిగా విందు భోజనం చేస్తూ 43 సంవత్సరాల సుదీర్ఘమైన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ సంతోషాలను వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులైన నేతాజీ ఒకేషల్ కాలేజ్ కరస్పాండెంట్ సింగం భాస్కర్, సత్యనారాయణ రావు, వనమల రాజేందర్, తుమ్మలపల్లి రఘు, దారం నందకుమార్, రాజశ్రీ శ్రీనివాస్, నాగ భూషణం, గాయత్రి స్టేటస్ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

### మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య



ఎల్లారెడ్డిపేట, మే 26 ప్రజా జ్యోతి–: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్నూరు కాపుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం భవనం పై అంతస్తులో మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులుగా బొప్పా దేవయ్య, ప్రధాన కార్యదర్శి గా శంకరన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నందికిషన్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘాల అభివృద్ధి కోసం కుల బంధువుల కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు. ప్రభుత్వపరంగా సంఘ సభ్యులకు ఏ పని ఉన్న ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్రెడ్డి ల సహకారం తీసుకొని పరిష్కారం చేసుకుందామన్నారు. ప్రభుత్వపరంగా సంఘం పరంగా ఏ పని ఉన్న తనకు ఫోను ద్వారా గాని లిఖితపూర్వకంగా గాని తెలియజేస్తే వెంటనే స్పందిస్తానని ఆయన తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఉన్న పిల్లల పేర్లు ఇచ్చినట్టయితే ఏ విధంగా పరిష్కారం అయితే ఆ విధంగా పరిష్కారం చేసుకుందామన్నారు. ప్రధాన కార్యదర్శి పొనిశెట్టి శంకర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్నూరు కాపు సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తా నన్నారు. ఎల్లారెడ్డిపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నందికిషన్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా మున్నూరు కాపు సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి తో పాటు పాలకవర్గం కుల బంధువుల కోసం తిరిగి పనిచేయాలని సంఘాల అభివృద్ధి కోసం పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ప్రతినిధి మీసం రాజం మాట్లాడుతూ సంఘ సభ్యులకు ఏ సమస్యలు వచ్చినా జిల్లా కమిటీ మండల కమిటీలు గ్రామ కమిటీలు వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ప్రభుత్వపరంగా సభ్యులకు పనులున్న ముందుండి చేయించాలని అందుకు తన వంతు సహకారం కూడా ఉంటుందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల ప్రతినిధులు సకినాల వెంకటయ్య , తడుకల దేవరాజు, మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మెగి నరసయ్య , గౌరవ సలహాదారు బండారి బాల్ రెడ్డి , సింగిల్ విండో ఉపాధ్యక్షులు జంగిటి సత్తయ్య, వేములవాడ ఎంకే పటేల్ సంఘం ప్రచార కార్యదర్శి బొప్ప బిక్షపతి , కోశాధికారి తిరుపతి, జిల్లా నాయకులు ఇప్ప పూల లక్ష్మణ్ , ఎద్ద నరేందర్ బొప్పా స్వామి , పట్టణ అధ్యక్షులు బాధ రమేష్ , కోశాధికారి సాన రవి , వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు బండలింగంపల్లి దేవయ్య, సింగారం కిషన్, దుమాల సకినాల కృష్ణ, హరిదాస్ నగర్ –పదిర అనిల్ , గొల్లపల్లి ఆకుల రాంచందర్, రాజన్న పేట కైలాసం, నారాయణపూర్ నూర నర్సయ్య , భాస్కర్ , జవ్వాజీ లింగం, వద్నాల రాజు, ఇప్పపూల లక్ష్మీరాజం, కటకం బాలయ్య , ఎండ పల్లి కిరణ్ , ఉప్పుల శ్రీనివాస్, ఉప్పుల రవి , తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు విరుద్ధంగా లాడ్జిలు

### హోటల్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే 26, ప్రజా జ్యోతి రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణకై శనివారం రాత్రి వేములవాడ పట్టణంలో లాడ్జిలు, హోటల్స్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు, హోటల్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్లా మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న హోటల్స్, లాడ్జి లలో అసాంఘిక కార్యాలపాలకు ,చట్టవ్యతిరేకమైన చర్యలకు తావులేకుండా శనివారం రోజున రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డు లు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని అన్నారు. లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

### తంగాలపల్లి మండల కేంద్రలో వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ప్రజా జ్యోతి తంగళ్లపల్లి మండల కేంద్రంలో చందా అరుణ (29) అనే మహిళ చందా నందిత (22) అనే యువతితో తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నది అనే సమాచారాం మేరకు ఎస్.ఐ తంగళ్లపల్లి తన సిబ్బందితో తనిఖీలు చేయగా రాహుల్ యాదవ్ అనే వ్యక్తి పట్టుపడగా అదుపులోకి తీసుకొని వీరిపై ఆదివారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వ్యభిచారం నిర్వహిస్తే కఠిన చర్యలు, కేసులు పెడతామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాంటి వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆదివాసి హత్యలపై
# సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలి

### సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మే 26: అంతర్గాం మండల కేంద్రంలోని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ మండల నాయకుడు బొంతు ఆనంద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్ మాట్లాడుతూ.. బిజెపి పాపిష్టి ప్రభుత్వం "ఆపరేషన్ కాగార్" పేరుతో "చతీస్ ఘడ్" ఆదివాసీ అడవి ప్రాంతంలో ఈ 5 నెలల కాలంలో సుమారు 120 మందికి పైగా గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చివేసిందని, అదేవిధంగా 2024 చివరివరకు భారత దేశంలో మావోయిస్టు పార్టీని, ఇతర విప్లవ సంస్థలను లేకుండా చేస్తానని ప్రకటించిందని, గిరిజన మహిళలు, పసిపిల్లలని కూడా చూడకుండా కాల్చిచంపిందని, దాదాపు 16 రాష్ట్రాలోని గిరిజనులను వెళ్ళగొట్టి విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు బిజెపి ప్రభుత్వం ఈయొక్క గిరిజనులపై యుద్ధం ప్రకటించిందని దుయ్యబట్టారు. ఈ బిజెపి పాపిష్టు దాదులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిస్తూ.. "ఆపరేషన్ కాగార్" ను తక్షణమే నిలిపివేసేవరకు ఐక్య ఉద్యమాలు చేస్తూ పోరాడాలని పిలుపు నిచ్చారు.ఇంకా ఈసమావేశంలో పార్టీ నాయకులు మేరుగు చంద్రయ్య, పైడిపల్లి రమేష్, ఆరుమూళ్ళ తిరుపతి, టి రాజకొమురయ్య, ఆలకుంట రమేష్, మల్లేష్, దేవయ్య, సారయ్య, సంజీవ్, వి సతీష్, జి రవీందర్,డి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బిగ్ అలర్ట్..

### ప్రభుత్వ పాఠశాలల సమయంలో మార్పులు

సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే,26 ప్రజా జ్యోతి వేసవి సెలవులు దాదాపు ముగిసే దశకు వచ్చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12న ప్రభుత్వ పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ క్రమంలోనే విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమయాల పని వేళల్లో మార్పులకు ఆమోదం తెలిపినట్లు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఇది వరకు పాఠశాలలు ఉదయం 9.30కి తెరుచుకుని 4.30కి మూతపడేవి. కానీ, తాజా నిర్ణయం ప్రకారం.. ఉదయం 9 గంటలకే పాఠశాలలు తెరచుకుని 4.45 వరకు మూతపడనున్నాయి. విద్యార్థులు ఉదయం 9.30 కి స్కూలుకు వెళ్లడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు చులకన భావం ఏర్పడుతోందనే విషయం విద్యాశాఖ అధికారుల దృష్టికి వచ్చింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను నడపాలని అధికారులు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు వివరించారు. ఈ క్రమంలోనే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను 2024 – 2025 విద్యా సంవత్సరం నుంచి ఉదయం 9.00 గంటలకే ప్రారంభించాలనే ప్రతిపాదనకు ఆయన ఆమోదం కూడా తెలిపారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

మేడిపెల్లి, మే 26(ప్రజాజ్యోతి): మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో ఉమ్మడి మేడిపల్లి మండల ఆది శ్రీనన్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ 108 అంబులెన్స్ పైలెట్ల దినోత్సవం



సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే, 26, ప్రజా జ్యోతి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం 108 అంబులెన్స్ పైలెట్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మరియు జిల్లాలోని అంబులెన్స్ పైలెట్లు కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రమాదానికి గురైన క్షతగాత్రులను, ఇతర కారణాల చేత అస్వస్థకు గురైన రోగుల సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించడం లో పైలెట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పైలెట్ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో 108 పైలెట్లు పెద్ది శ్రీనివాస్, బరిగే లక్ష్మణ్, నరేష్, చాణక్య, అనీల్, విక్రమ్, టెక్నీషియన్లు జలగం సత్య సాగర్, బుర్ర స్వాతి, ప్రశాంత్, ప్రవీణ్, 102 కెప్టెన్లు రాజశేఖర్, మన్సూర్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వాణిజ్య అవసరాల నిమిత్తం మూడు చెరువుల నుండి మట్టి తరలింపుకు అనుమతి

### రామగుండం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శరత్ బాబు

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మే -26: వాణిజ్య అవసరాల నిమిత్తం మూడు చెరువుల నుండి మట్టి తరలింపుకు అనుమతి మంజూరు చేశామని రామగుండం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శరత్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలంలోని మూర్మూరు గ్రామంలో ఉన్న ముర్మూరు చెరువు పూడిక తీత పనులలో భాగంగా మట్టిని వాణిజ్య అవసరాల నిమిత్తం తీసుకొనుటకు ఎస్.హెచ్.ఆర్ బ్రిక్స్, ఏ.ఎస్.ఆర్ బ్రిక్స్ లకు, అదేవిధంగా రామగుండం మండలం అల్లూరు గ్రామంలోని అల్లూరి ఊర చెరువు మట్టిని ఎం.ఎస్.బి. బ్రిక్స్ వారికి, పాలకుర్తి మండలంలోని ఈసల తక్కలపల్లి గ్రామంలోని పెద్ద చెరువు (ఈసల చెరువు) మట్టిని వాణిజ్య అవసరాల నిమిత్తం తీసుకొనుటకు శ్రీ దుర్గా దేవి బ్రిక్స్ వారికి అనుమతి మంజూరు చేశామని రామగుండం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడు మృతి

### యాజమాన్యమే బాధ్యత వహించాలి కార్మిక సంఘాలు

గోదావరిఖని, మే 26 (ప్రజా జ్యోతి) గోదావరిఖనిలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో సింగరేణి కార్మికుడు రాసపల్లి నాగరాజు మృతి చెందాడు. ఇటీవలే నాగరాజు ఉద్యోగంలో చేరాడు. ఆర్జీవన్ జిడికే 11ఇంక్లైన్ లో జనరల్ మజ్దూర్ గా పని రాసపెల్లి నాగరాజు సెకండ్ షిఫ్ట్ విధులు నిర్వహించుకుని ఇంటికి వెళ్తున్నాడు. అర్ధరాత్రి సమయంలో జిడికే 1అండ్3,11 ఇంక్లైన్,మంథని రోడ్డు మార్గంలో మూలమలుపులతో రోడ్డు లైటింగ్ లేక ఆగి ఉన్న లారీని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.

### సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి

### ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్

రోడ్డు ప్రమాద ఘటనకు సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్లని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతున్నామన్న సింగరేణి యాజమాన్యం క్షేత్రస్థాయిలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందుతుందని ఆరోపించారు. కార్మికుల డ్యూటీలు వెళ్లడానికి వీలుగా కనీసం రోడ్ సదుపాయాలు కూడా వేయలేని దుస్థితిలో సింగరేణి యాజమాన్యం ఉందని విమర్శించారు. నాగరాజు కు రావలసిన బెనిఫిట్స్ అన్ని కూడా సకాలంలో అందజేయాలని, తక్షణమే పాత రోడ్డును ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

### రక్షణ చర్యలు విస్మరిస్తున్న సింగరేణి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### బి ఎం ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సింగరేణి కార్మికుడు నాగరాజు మృతి చెందాడని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, నాయకులు నాగేంద్ర ప్రసాద్, బండారి శ్యాంసుందర్, కుమారస్వామి శ్రీనివాస్, రవీందర్ ఒక ప్రకటనలో లైటింగ్ లేక నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపై నిలిపి ఉన్న లారీ ని ఢీ కొట్టడంతో కార్మికులకు చెందాడన్నారు. గతంలో మూడు రోజులు ఆందోళన చేసినప్పటికి సింగరేణి అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. బాధ్యులైన అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని మహదేవ్ బాంకెట్ హల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో శ్రీ వెంకటరమణ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ లో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు.గడిచిన 25 ఏళ్ల కాలంలో తమ మిత్రుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం కోసం సుదూర ప్రాంతాల నుండి తమ పిల్లపాపలతో వచ్చి ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.తమను ఉన్నతమైన స్థాయిలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేసిన విద్యా నేర్పిన గురువుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ వారిని ఘనంగా శాలువాతో సన్మానించి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఒకరి నొకరు పరిచయాలు చేసుకొని జీవితంలో వారు సాధించిన విజయాలు,కుటుంబ నేపథ్యంపై చర్చించుకున్నారు.గతంలో అకాల మరణం పొందిన గురువులు,విద్యార్థినీ, విద్యార్థులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వారందరికీ జ్ఞాపకంగా మెమెంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఎంతో బాగోద్వేదానికి లోనయ్యారు. తమ చిన్ననాటి మిత్రులందరూ జీవితంలో మరింత గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి నెల రోజులుగా కృషి చేసిన నిర్వాహకులు నక్క శ్యామ్ కుమార్,నేరెళ్ళ రాధిక, నేరెళ్ల దేవిక,ఏనుగంటి శివప్రసాద్,రాపర్తి సాయికృష్ణ,ఓటరికారి రజినీ, ఎం.డి



షాదుల్లా,అరెల్లి నరేష్,పొలస కృష్ణ ,శివాపర్ణ,కరీంనగర్ సంతోష్,గంగాధర్,బోడిగే దీపక్,యామ బాబు లకు విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎగోళ్ళ నాగరాజు,గురువులు పారువెల్లి శ్రీనివాస్,యేల్లె పోశెట్టి,జగన్మోహన్,గోపన్నగారి శివకుమార్,సరళ మేడం లతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మల్లన్న స్వామి వారి జాతర లో పాల్గొన్న ప్రభుత్వ విప్



రుద్రంగి మే 26 ప్రజా జ్యోతి: రుద్రంగి మండలం మనాల గ్రామంలోని శ్రీ కొత్త మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానల మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సంద్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ మల్లన్న స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్ జలపతి ,ప్రధాన కార్యదర్శి ఇప్ప మహేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గండి నారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు దిలీప్, వీడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎల్లం గంగ నర్సయ్య, జక్కు మోహన్ , జక్కు వంశీ, జక్కు లింగారెడ్డి, జక్కుల లక్ష్మి నరసయ్య ,మల్లేశం, మహేష్ రెడ్డి, తిరుపతి గౌడ్ ,సుదర్శన్ గౌడ్, గడ్డం శ్రీను ,అభిలాష్ ,పరంధాములు, దయ్యాల శీను,లింగంపల్లి నరసయ్య మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వట్టెంలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి): వేములవాడ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా ఉన్నత పరిషత్ లో 2003-2004 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులను అప్యాయతను చాటుకున్నారు. చిన్ననాటి మిత్రులతో స్నేహభావాన్ని చాటుకున్నారు. పాటశాలలో చదువుకున్న జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆటలు, పాటలు, నృత్యాలతో సరదాగా కాలక్షేపం చేశారు. అనంతరం విద్య నేర్పిన గురువులను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు అందరు కలసి చనిపోయిన విద్యార్థి కన్నం వనజ కూతురు పేరు మీద 44, 000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి స్నేహ భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ శర్మ, హెడ్ మాస్టర్ రాధ కిషన్, ఉష రాణి, పరమేశ్వర్, వెంకట స్వామి, యమ దేవయ్య, విద్యార్థులు గడ్డం సతీష్, గంగుల రాజేందర్ ప్రసాద్, ఉప్పరి కమలాకర్, కిసరి గోవర్ధన్, రాజేందర్, కాశారపు రాకేష్, మంద శ్రీనివాస్, వెంకటేష్, ముగుల అంజి, యామా సతీశ్, మేడారం శ్రీనివాస్, అవుదుర్తి సంతోష్ దుర్గం నరేష్, జి మధు, సీహెచ్ మహేశ్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, రాజు, వేణు, కృష్ణవేణి, దీపిక, హరిత, స్వప్న, మాధవి, జ్యోతి, సంధ్య, మమత, గౌతమి, వనిత, స్రవంతి, రాధికలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సలీం ఆధ్వర్యంలో 108 (డ్రైవర్స్)పైలెట్ డే సెలబ్రేషన్స్



శంకరపట్నం, మే 26(ప్రజా జ్యోతి) 108 (డ్రైవర్స్) పైలెట్ డే సెలబ్రేషన్స్ హుజురాబాద్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న 108 (డ్రైవర్స్) హుజురాబాద్ ఆఫీసులో ఆదివారం కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తూ ఘనంగా 108 పైలెట్ సెలబ్రేషన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సలీం మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నప్పుడు ప్రాణాలు కాపాడడం మన బాధ్యత అని గుర్తుంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్ కుమార్ పైలెట్స్ మతి గోపికృష్ణ ఏ ఎఫ్ ఈ శ్రీనివాస్ రెడ్డి రమేష్ సతీష్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు

## కొండ స్వామిని దర్శించుకున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి ప్రతినిధి మే 26 (ప్రజా జ్యోతి) : కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో వెలసిన శ్రీ కొండ స్వామి( వెంకటేశ్వర స్వామి) ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో తిరుపతిరెడ్డి పుప్పాల గంగాధర్, డబ్బా రాజారెడ్డి, ప్రశాంత్, నవీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడవద్దు అండగా ఉంటా

**మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోనరావుపేట మే 26 (ప్రజాజ్యోతి):రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మరుపాక రాజవ్వ ఇటీవలే ఉపాధి హామీ పనికి వెళ్ళగా పని ప్రదేశంలో మట్టి పెల్లలు విరిగి మీద పడడంతో ఆమె అక్కడి కక్కడే మృతి చెందింది.కాగా ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు,అధైర్య పడవద్దు అండగా ఉంటానని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.అలాగె గాయపడిన వారికీ కూడా మెరుగైన వైద్యం సహాయాన్ని అందిస్తున్నమని అన్నారు.వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నాయకులు నాలుక సత్యం, చేపూరి గంగాధర్, బైరగొని నందు గౌడ్, మానుక సత్యం అజీమ్ పాషా, తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న శ్రీ కల్కి అమ్మ భగవాన్ భక్తులు

**మృతుడి కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందచేత**



జమ్మికుంట, మే 26 (ప్రజా జ్యోతి) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన దేవేందర్ అనే వ్యక్తి గుండెపోటుతో ఈ నెల 16 న చనిపోయాడు. మృతుడు దేవేందర్ శ్రీ కలికి అమ్మ భగవాన్ భక్తుడిగా అందరికీ సుపరిచితుడు. అనుకోకుండా దేవేందర్ మృతి చెందడంతో అతని భార్య ఇద్దరు పిల్లలు కూడా దిక్కులేని పరిస్థితుల్లో ఉండగా దేవేందర్ మిత్రులు కూడా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు. అదేవిధంగా ఆదివారం రోజున శ్రీ కలికి అమ్మ భగవాన్ భక్తులు కూడా సుమారు రెండు లక్షల రూపాయల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందించారు. దేవేందర్ మృతి చెంది ఆదివారం రోజున అతని దశదినకర్మను కుటుంబ సభ్యులు నిర్వహించగా సాటి అమ్మ భగవాన్ భక్తులు వారు సేకరించిన డబ్బును మృతుడి భార్యకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతోపాటు కలిసిమెలిసి ఉండే దేవేందర్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని దేవేందర్ మృతి తో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని అతడు లేని లోటును ఎవరు తీర్చలేరని కానీ ఆ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఒక చిన్న సంకల్పంతో అమ్మ భగవాన్ భక్తులందరం కూడా సుమారు రెండు లక్షల రూపాయలు సేకరించామని వాటిని ఆ కుటుంబ సభ్యులకు అందజేశామని భవిష్యత్తులో మరిన్ని డబ్బులను ఆ కుటుంబానికి అందేలా సహకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కలికి అమ్మ భగవాన్ భక్తులు ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ తిరునహరి సురేష్ బాబు చంద్రమౌళి సమ్మయ్య బిక్షపతి కేదారేశ్వరి సంపత్ కొమురయ్య పద్మ తో పాటు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్**




గోదావరిఖని, మే 26 (ప్రజా జ్యోతి) కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని శ్రామిక భవన్ లో సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జిల్లాస్థాయి నాయకత్వ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. భూపాల్ ముఖ్య అతిథిగా హాజరై నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, లేబర్ కోడ్ లు అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో కలకత్తాలో జరిగిన మహాసభలో సిఐటియు ఆవిర్భవించిందని,సిఐటియు ఆవిర్భవించి 54 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు ఆవిర్భావ దినోత్సవాన్ని సెమినార్లు సదస్సుల ద్వారా ఘనంగా నిర్వహించాలన్నారు. ఐక్యత-పోరాటం అనే నినాదంతో కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 18వ పార్లమెంటు ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయని,అనంతరం ఏ ప్రభుత్వము ఏర్పడిన భారత కార్మిక వర్గ హక్కులపై బి.ఎం.ఎస్ మినహా కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని సమరశీల పోరాటాలకు సిద్ధమని తెలిసి చెప్పారు. తెలంగాణలో డిసెంబర్ లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 74 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాలను పెంచకుండా కేవలం బేసిక్ లో కరువు భత్యం (డిఏ)ను కలిపి నూతన జీవోలు విడుదల చేయడం దురదృష్టకరమన్నారు. సిఐటియు కనీస వేతనం రూ.26వేలు ఉండాలని డిమాండ్ చేస్తున్నప్పటికి,ఈ హక్కును సాధించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా కూడా పోరాటం చేయనున్నట్లు చెప్పారు. కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వమైనా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమైనా కార్మిక సంఘాల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి కార్మికుల డిమాండ్లను చర్చించి పరిష్కరించాలని కోరారు. మొదటి రోజు శిక్షణ తరగతిలో సామాజిక పరిణామం అనే అంశాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, శ్రమ-దోపిడి అంశం పై జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి , రెండవ రోజు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు- లేబర్ కోడ్లు అనే అంశం పై రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .భూపాల్, సిఐటియు విశిష్టత- కార్మిక సంఘాల నిర్మాణం అంశం పై సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. ముత్యం రావు వివరించారు. ఈ శిక్షణా తరగతులకు ఎన్ బిక్షపతి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులలో పెద్దపల్లి జిల్లాలోని సిఐటియు అనుబంధం కార్మిక సంఘాలు- సింగరేణిలోని పర్మనెంట్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు, ఎన్టిపిసి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్, గ్రామపంచాయతీ నాయకులు, రైల్వే కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు సుమారు 60 మంది తో పాటు నాయకులు జి.జ్యోతి, ఏం రామాచారి, మెండే శ్రీనివాస్, గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, ఎస్ వెంకటస్వామి వి. నాగమణి, ఉల్లి మొగిలి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రణవ్ ని విమర్శించే స్థాయి నీది కాదు సమ్మిరెడ్డి

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిచ్చు పెడుతున్నారా నాయకులు ఎమ్మెల్సీ ని వాడుకుంటున్నారా? యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్**



ప్రజా జ్యోతి హుజురాబాద్ టౌన్ మే26 హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ని విమర్శించే స్థాయి తుమ్మేటి సమ్మిరెడ్డి కాదని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లోని తన స్వగృహంలో ఆయన మాట్లాడారు. సమ్మిరెడ్డి తన అనుచరులతో పెట్టిన ప్రెస్ మీట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన పెట్టిన ప్రెస్ మీట్ మొత్తాన్ని డీసీసీ అధ్యక్షుడికి వివరించడం జరిగిందని దానిపై పూర్తిస్థాయి విచారణ చేసిన పార్టీ పెద్దలు నోటీసులు కూడా సమ్మిరెడ్డికి అందించారన్నారు. దీంతోపాటు అతడి అనుచరులను కూడ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సమ్మిరెడ్డి తన స్వలాభం కోసం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడారని, ప్రణవ్ మంచితనంతో పార్టీలోకి తీసుకుంటే తిరిగి ప్రణవ్ పైనే ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఇక్కడ కొంతమంది పదేపదే ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేరును ప్రస్తావిస్తున్నారని, ఎమ్మెల్సీ వెంకట్ హుజురాబాద్ కాంగ్రెస్ లో చిచ్చు పెట్టాలని చూస్తున్నారా లేక ఎమ్మెల్సీని అడ్డుపెట్టుకొని ఇక్కడ నాయకులు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కొంతమంది ప్రణవ్ మీద ఆరోపణలు చేస్తూ వాట్సాప్ స్టేటస్ లు పెట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రణవ్ నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ వారి సమస్యలను తీరుస్తూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చాలామంది సీనియర్లు పార్టీ పటిష్టత కోసం ప్రయత్నం చేస్తున్నారని, కొంతమంది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు వెళ్లడం జరుగుతుందని వారి వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రణవ్ పై విమర్శలు చేసే నాయకులు హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి అమ్ముడుపోయారా అని ఆయన ప్రశ్నించారు. ప్రణవ్ పై అసత్య ప్రచారాలు చేసిన పార్టీకి ఇబ్బందులు తలెత్తెల వ్యవహరించిన చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# అహంకార పోకడకు పట్టభద్రులు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి

**అన్నం ప్రవీణ్ - కాకతీయ యూనివర్సిటీ**



జమ్మికుంట,మే26( ప్రజా జ్యోతి): నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వాక్యాలు, కించపరిచే విధంగా పల్లీ బఠానీ అని అవహేలనగా మాట్లాడడం ఒక పట్టభద్రుడిగా తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నం ప్రవీణ్ హెచ్చరించారు... ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత 10 పది సంవత్సరాల అహంకార వైఖరికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికీ పంపినా., అధికారం కోల్పోయాక మతిస్థిమితం కోల్పోయి అహంకారం మితిమీరి పోయి సోయి లేని మాటలు మాట్లాడితే పట్టభద్రుల ఓటుతో బుద్ధిచెప్పి బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు..బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ పెద్దఎత్తున నిర్లక్ష్యానికి గురై కేసీఆర్, కేటీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయింది., ఉద్యోగాల పేరిట గత ప్రభుత్వం చేసిన తతంగం అంతా ఇంతా కాదని, నోటిఫికేషన్ ఇవ్వడం ప్రశ్నా పత్రాలు అమ్మడం పరీక్షల రద్దు వల్ల తెలంగాణ నిరుద్యోగ యువత గోరంగ నష్టపోయిందని, ఆ నష్టానికి పూర్తి బాద్యత బీఆర్ఎస్ నాయకులదేనని మల్లీ ఏం తెలువనట్టు నాటాకాలాడడం విడ్డూరంగా ఉందని అన్నం ప్రవీణ్ అన్నారు...కనీసం ఒక్క యూనివర్సిటీ లోనైనా విసి నీ పెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని, ప్రొఫెసర్ల భర్తీ లేక , పది సంవత్సరాలు బోదన సిబ్బంది భర్తీ లేక తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు..ఈ సమస్యల పట్ల ముందు వరుసలో ఉండి నిరుద్యోగ యువత పక్షాన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా కొట్లాడిన ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న పై అనేక అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించిన ఏనాడూ తన స్వప్రయోజనాల కోసం ఆలోచించలేదని, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి గత ప్రభుత్వంతో యుద్ధం చేసిన గొప్ప ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న అని అన్నారు..పట్టభద్రుల సమస్యల పట్ల, నిరుద్యోగ యువత సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్న కాబట్టి శాసనమండలికి పంపిస్తే పట్టభద్రుల నిజమైన గొంతుకగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నిరుద్యోగ యువత, విద్యార్థుల, మేదావుల అందరి ప్రతినిదిగా ఉంటాడని, యువకులు, విద్యార్థులు, మేదావులంతా ఏకమై తీన్మార్ మల్లన్నకు రెండో క్రమసంఖ్యలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించాలని అన్నం ప్రవీణ్ కోరారు.

# అభిమానాన్ని చాటుకున్న కాంగ్రెస్ నాయకులు చిగుర్ల జగ్గయ్య



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే 26: లాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగుర్ల జగ్గయ్య చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి శాసన సభ్యులుగా గెలుపొందిన సందర్భంగా ఆదివారం రోజున తిరుమల తిరుపతి దేవస్థానం వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. దానికి గాను ఎమ్మెల్యే విజయరమణ రావు శివపల్లి గ్రామంలోని వారి నివాసం వద్ద నుండి తన అభిమాని జగ్గయ్య సైకిల్ యాత్ర విజయవంతం కావాలని, ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించి కొబ్బరికాయ కొట్టిన జగ్గయ్య తిరుమలకు వెళ్ళే సైకిల్ యాత్రను విజయవంతం కావాలని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ

మల్యాల, మే 25 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యం పేట గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం తో ఆదివారం భక్తులతో రద్దీ నెలకొంది స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో గంటల తరబడి వేచి ఉన్నారు ఆలయ పరిసరాలు భక్తులతో సందర్భంగా వేసవి సెలవులు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## గంజాయి తాగుతున్న నలుగురు యువకుల అరెస్ట్

ఇల్లంతకుంట మే 26( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని బతుకమ్మ తిప్ప వద్ద గంజాయి తాగుతున్న నలుగురిని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్టు సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ తెలిపారు. ఒద్యారంకు చెందిన అజయ్, సోమవారం పేటకు చెందిన తడకపల్లి శేఖర్, అనంతరం చెందిన దారవేణి మహేష్, గొల్లపెల్లి కి చెందిన పున్ని ప్రశాంత్ అనే యువకులు గంజాయి తాగుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకొని ఆ నలుగురు యువకులను రిమాండ్ తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు గంజాయి తాగడానికి అలవాటు పడి ఆరోగ్యము, భవిష్యత్తు పాడు చేసుకోవద్దని తెలిపారు. గంజాయి గురించి ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు , మీ విపిఓలకు డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై ఎల్ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంటలు చెరువులపై గల పిచ్చి మొక్కలను తొలగించాలి



కాలువ శ్రీరాంపూర్ (ప్రజా జ్యోతి), మే 26: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చెరువు కుంట కట్టలపై పిచ్చి మొక్కలు ఏ పుగా పెరిగి రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కుంటలు చెరువుల కింద రైతులు వరి పత్తి తదితర పంటలు సాగు చేస్తుంటారు ఈ పంటలకు క్రిమిసంహారక మందులు యూరియా తదితర మందులు రైతులు ఎడ్లబండ్లపై ద్విచక్ర వాహనాలపై ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్తుంటారు కుంటలు చెరువుల కట్టలపై పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతోదారి లేకుండా పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలతో పిచ్చి మొక్కలను తొలగించాలని పలుసార్లు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన పట్టించుకునే నాధుడు లేక గత ఏళ్ల నుండి ఈ దుస్థితిని అనుభవిస్తూనే ఉన్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని కుంటలు చెరువుల కట్టలపై ఏపీగా పెరిగిన పిచ్చి మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలతో తొలగించి బాగు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# ఆదివాసీల సైనిక దాడులను ఆపాలి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**
**పెద్దపల్లి జిల్లా కార్యదర్శి విశ్వనాథ్**



గోదావరిఖని, మే 26 (ప్రజా జ్యోతి) ఆదివాసీల కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సైనిక దాడులను ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరిఖని తిలక్ నగర్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదివాసీలపై జరుపుతున్న నర హంతక సైనిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నక్సలైట్ల సాకుతో స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ సంస్థలకు ఖనిజ సంపదను దోచి పెట్టడానికి, వారికి ఆర్థిక ప్రయోజనాలను సమకూర్చే లక్ష్యంతో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను వేరువేసే ప్రక్రియలో భాగంగా 2024 జనవరి నుండి నేటి వరకు 120 మంది ఆదివాసి, గిరిజనులను అమానుషంగా ఆరు నెలల పాప మొదలు 18 సంవత్సరాల యువతి యువకుల ను ప్రభుత్వం హత్య చేసిందని, ఆదివాసి యువతీ,యువకులను ఆదివాసీ హక్కుల కోసం నిస్వార్థంగా నిజాయితీగా ఎంతో అంకితభావంతో పని చేస్తున్న మావోయిస్టు పార్టీకి చెందిన 29 మందిని దారుణంగా హత్య చేసి ఎదురు కాల్పుల పేరిట ప్రకటించడం దుర్మార్గమన్నారు. స్వదేశ పౌరుల పై యుద్ధం ప్రకటించిన ఫాసిస్ట్ భారత ప్రభుత్వం అత్యంత దుర్మార్గ చర్యలను ఖండించవలసిందిగా కార్మిక వర్గానికి ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు రాజ్యాంగం కల్పించిన ఐదవ ,ఆరవ షెడ్యూల్ ఆధారంగా వచ్చిన చట్టాల కనుగుణంగా తమ హక్కులు,అస్తిత్వం కోసం పోరాడుతున్నారని, వారి న్యాయమేనా పోరాటానికి మద్దతు ఇచ్చి సంఘటితంగా నిలవాలని కోరారు. నల్ల చట్టాలను కార్మిక వర్గం హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్సను ముందుకు తెచ్చిందని,ఈశాన్య రాష్ట్రాల్లో ఆదివాసి తెగల జాతుల మధ్య మంటలు రేపిన సి ఏ ఏ ఉమ్మడి పౌరస్మృతి వంటి ప్రజా వ్యతిరేక విధానాల ను అమల్లోకి తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కు నిరసనగా పౌర మానవ హక్కుల సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమం లో పాల్గొనాలని విశ్వనాథ్ పిలుపునిచ్చారు. పెద్ద పల్లి డివిజన్ కార్యదర్శి దాముఖ లచ్చన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఎల్ భీమన్న అరుణోదయ నాయకులు ఎస్ .రమేష్, ఐఎఫ్టియు నాయకులు కొమ్ము సంపత్ కుమార్ ,ఇల్లందుల ముత్తన్న, ఎండి ఖాసిం సిహెచ్ ఐలయ్య ,నర్సయ్య బి. రామచంద్రం ,ఆనంద్ ,ఏ .బానయ్య పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో మట్టి అక్రమ తరలింపుపై కమిషనర్ కి పిర్యాదు




జమ్మికుంట,మే26( ప్రజా జ్యోతి): ఉపాధి హామీ పనుల్లో ఊరుకుంట చెరువు మట్టి అక్రమంగా తరలింపులపై జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన బండారి కుమార్ తెలంగాణ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ కి పిర్యాదు చేసినట్లు తెలిపారు... ఈ సందర్భంగా బండారి కుమార్ మాట్లాడుతూ మాచినపల్లి గ్రామ ఎంపీటీసీ పొలసాని రాజేశ్వర్ రావు, మాజీ గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన రెడ్డి – తిరుపతిరెడ్డి , వార్డ్ సభ్యులు ఓరుగంటి లత, గ్రామ కార్యదర్శి శివరంజని, ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధా కుమ్మక్కై గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా రైతులకు చెందాల్సిన ఊరకుంట చెరువు మట్టిని అక్రమంగా జమ్మికుంటలోని ఇటుక బట్టీలకు తరలించుకుపోతున్నారని ఆరోపించారు..ఉన్నతాధికారుల కళ్లు కప్పి చెరువు మట్టిని ప్రైవేటు వ్యాపారులకు, ఇటుక బట్టీలకు అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న సదరు సిబ్బందిపై గ్రామ ప్రజలు, నాయకులు బండారి కుమార్, మాజీ ఉప సర్పంచ్ దొంతరవేన రమేష్, పొలసాని సంపత్ రావు, గాండ్ల శీను, రవీందర్ రెడ్డి ఈ విషయంపై గత వారం రోజుల క్రితం ఎంపీడీఓ భీమేశ్ పిర్యాదు చేసినట్లు తెలిపారు.. ఎంపీడీఓ భీమేశ్ ఫిర్యాదు చేయడం పరిశీలన అనంతరం మట్టి అక్రమ తరలింపు విషయంలో పాత్రదారులైన గ్రామ ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శిలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయితే ఈ తతంగంపై తదుపరి విచారణ జరపకుండా చోద్యం చూస్తూ, అక్రమంగా చెరువు మట్టిని సుమారు 150 ట్రాక్టర్ ట్రిప్పులు తరలించి, ఇటుకబట్టీలకు అమ్ముకున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, తూతుమంత్రంగా షోకాజ్ నోటీసులతో సరిపుచ్చడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.. మట్టి అమ్ముకున్న వారిపై, అందుకు సహకరించిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ కి పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## రామగుండం కార్పోరేషన్ లో ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలి

**నగర కమిషనర్ కు కాంగ్రెస్ పార్టీ వినతి**



గోదావరిఖని, మే 26 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్ లో పైప్ లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ ఆదివారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు.కార్పొరేషన్ పరిధిలో పైప్ లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చేందుకు వీలుగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గ్యాస్ పైపైన్ల నిర్మాణం చేపడుతున్నారని, కార్పొరేషన్ 14డివిజన్ లో ఇప్పటి వరకు ఈ పైప్ లైన్లకు సంబంధించి ఎలాంటి పనులు ప్రారంభం కాలేదని వినతి పత్రంలో తెలిపారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లోని గ్యాస్ స్టేషన్ నుంచే గ్యాస్ సరఫరా చేయనున్నప్పటికి, గ్యాస్ స్టేషన్ కు అతి సమీపంలో ఉన్న పరిసర ప్రభావిత ప్రాంతమైన 14వ డివిజన్ లో గ్యాస్ పైపైన్ నిర్మించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి ఆర్ ఎఫ్ సి ఎల్ ల్లోని గ్యాస్ స్టేషన్లకు అతి సమీపంలో ఉన్న పరిసర, ప్రభావిత ప్రాంతమైన 14వ డివిజన్ లో గ్యాస్ పైపైన్ నిర్మాణం చేపట్టి ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మర్రిగడ్డ జడ్పీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేములవాడ మే 26, (ప్రజాజ్యోతి): చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002–2003 సంవత్సరానికి చెందిన టెన్త్ బ్యాచ్ విద్యార్థులు సమ్మేళమయ్యారు. ఈ సందరబావంగా విద్య బోధన చేసిన గురువులకు ఆత్మీయ సన్మానం చేశారు. పాఠశాలలో చదివిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటలు, పాటలు, నృత్యాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు విట్టల్, మోహన్ రంగ, నరసయ్య, అంజయ్య, నరేష్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రామాజిపేట యువత

**అనాధ శవానికి ఆర్థిక చేయూత**

రాయికల్, మే 26 ( ప్రజాజ్యోతి): రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామానికి చెందిన మంద భాజమ్మ అనే వృద్ధురాలు శనివారం చనిపోగా ఆమెకు ముందు వెనక ఎవరు లేనందున అంత్యక్రియల నిర్వహనకు గ్రామానికి చెందిన దుగ్యాల లక్ష్మీపతి రావు, కోల శ్రీనివాస్, దుగ్యాల రామాపతి రావు, బెక్కం మౌళి, బెక్కం రాజేష్ ఎల్లెంకి గంగాస్వామి, సుద్దాల రమేష్, కండ్లపెల్లి అశోక్, వట్టిమల్ల శ్రీనివాస్(ఎన్.ఆర్.ఐ), మర్రి తిరుపతి, బొమ్మకంటి అనిల్, కోల అరవింద్, బట్టు రవీందర్, రాజారం, ఏనుగంటి రాములు, వట్టిమల్ల శ్రీనివాస్ లు ఆర్థిక సహాయం చేసి అంత్యక్రియల నిర్వహణకు కృషి చేశారు. మానవత్వం తో ముందుకు వచ్చి అనాధ శవానికి అండగా నిలిచిన వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి చేయూత



రాయికల్, మే 26 (ప్రజా జ్యోతి): రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాడారపు అనిల్ కుమార్ (22) అనే యువకుడు కడెం వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురి అయ్యి ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య 7 నెలల కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న రాయికల్ కు చెందిన ఇన్నోవేటర్స్ వెల్ఫేర్ సొసైటీ గ్రూప్ సభ్యులు చలించి మృతుని కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరం అని వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని అన్నారు. దాతలు ఎవరైనా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మా గ్రూప్ తరుపున ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాశిరెడ్డి మారుతీ, మహర్షి, రాజేష్, అవినాష్, రఘువంశీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ డిగ్రీ కళాశాల
## 2004 2007 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోరుట్ల టౌన్, మే 26 ( ప్రజాజ్యోతి ) 2004 నుండి 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈరోజు నిర్వహించుకున్నారు, 2004 నుండి 2007 బ్యాచ్ పూర్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాలలో ఈరోజు సమావేశమై వారి యొక్క 17 సంవత్సరాల తీపి గుర్తులు గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఉన్నత స్థితికి తోడ్పడిన కాలేజీని ఉపాధ్యాయులకు వారి గొప్పతనంగుర్తు చేసుకొని వారిని సన్మానించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 70 మంది బికాం విద్యార్థులు కలవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ వాసవి, కిషన్, విజయ్ కుమార్, మేడి కిషన్, చంద్రశేఖర్, విద్యార్థులు వంగ గిరిధర్, కిషోర్, రవి,వెంకటేష్, ధనుంజయ్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఇల్లంతకుంట మే 26 (ప్రజా జ్యోతి) నిజమైన స్నేహితులు అంటే తోటి స్నేహితులకు ఆపద వచ్చిందంటే అరక్షణం కూడా ఆగరు వెంటనే స్పందించి సహాయం చేస్తారు. స్నేహానికి ఉన్న విలువను చాటుకుంటారు. రామోజీపేట గ్రామానికి చెందిన పెండెల రవి (34) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతనితో 2004-05 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద లింగాపూర్ లో 10వ తరగతి చదువుకున్న స్నేహితులు తమ వంతుగా 33 వేల రూపాయల ఆర్థిక సాయం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద లింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ గౌడిశెల జితేందర్ గౌడ్,పయ్యావుల జనార్దన్,ఎర్ర బాబు, పసుల శ్రీశైలం,బొప్ప కార్తిక్,కొలపురం మహేశ్,కముటం రవి, తూముల దేవరాజ్,పలుమారి కొమురయ్య, బస్వరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

### టి డబ్లూ జే ఎఫ్ మానకొండూర్ నియోజకవర్గ కార్యదర్శిగా తిరుపతి

ప్రజాజ్యోతి,మానకొండూర్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మానకొండూర్ నియోజకవర్గ కార్యదర్శిగా రేషవేని తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా సిరికొండ సాగర్ లను నియమించినట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి తెలిపారు. ఆదివారం టిడబ్లూజేఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మోదుంపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన మహాసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, నివేశన స్థలాలు, హెల్త్ కార్డులు, అలాగే రైల్వే రాయితీ పాసుల మంజూరు తదితర అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ సెక్రటరీ దేవునూరి రవీందర్, తిమ్మాపూర్ ఇంఛార్జి బొమ్మిడి విజయ్ కుమార్, సభ్యులు గొట్టె అర్జున్, బూర్ల వెంకటేష్,రామగిరి ఆంజనేయులు, దుడ్డేల శంకర్, రంజిత్, సుధీర్, సతీష్, బూరుగుపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యకు కేరాఫ్ లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్

**అట్టహాసంగా లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన ఐదవ బ్రాంచి ప్రారంభం**
**విద్యతో పాటు సామాజిక సేవలందిస్తున్న లక్ష్య విద్యాసంస్థలు**
**హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింస్ట్ ఇస్రో డాక్టర్ టీ.పీ. శశికుమార్**





ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింగ్ ఇస్రో డాక్టర్ టీ.పీ. శశికుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని రజ్వీచమాన్ ని రిజ్వీచమాన్ లో లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ నూతన ఐదవ బ్రాంచి ని మాజీ మంత్రి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు. ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారులు యాదగిరి శేఖర్రావు, సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్రెడ్డి, ఐవీవై ఇంటర్నేషనల్ స్కూల్స్ అదినేత పసుల మహేష్ ట్రస్మా సురేందర్, లక్ష్ విద్యాసంస్థల అధినేత ముస్తాక్ అలీ . ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింగ్ ఇస్రో డాక్టర్. టీ.పీ. శశి కుమార్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ టీ.పీ. శశికుమార్ మాట్లాడుతూ ఎలా చదవాలి, ఎలా నేర్పాలి. పిల్లలకు అర్థమయ్యేలా చదివించడం. నేర్పించడం ఎలా అనే పుస్తకాలు తన వద్దఎన్నో ఉన్నాయని అవి పిల్లలకు చదవు చెప్పడంలో ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు సివిల్ సర్వీస్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉటుందన్నారు. నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలలో పట్టు సాధించే దిశగా కృషి చేయాలన్నారు. నైతిక విలువలను క్రమశిక్షణను నేర్పించి వారిని సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేసినప్పట్' నుండి విద్యార్థులు బంగారు భవిష్యత్కు బాటులు వేస్తున్నాయన్నారు. పిల్లలకు సామాజికే సేవ అవగాహన కల్పించడం అభినందనీయంఅన్నారు.. ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాట్లు చేసినప్పటి నుండి విద్యార్థులు బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నాయన్నారు. పిల్లలకు సామాజికే సేవ అవగాహన కల్పించడం అభినందనీయం అలాగే విద్యార్థులను అన్ని రంగాల్లో నైపుణ్యాలు పెదిగేల ఆ తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. ప్రతి విద్యార్థిని బాల్య దశ నుండే మేథాశక్తిని పెంపొందిచే దిశగా కృషి చేయాలని సూచించారు. ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారులు యాదగిరి శేఖర్రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అందించాలనే లక్ష్యంతో ముందుకు లక్ష్మందుకు వెళ్లుతుందని తెలిపారు. దేశంలో సెక్యూలర్ ను కాపాడాటానికి మేధవులు కష్టపడుతున్నారు. కొందురు రాజకీయనాయకలు దీన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. లక్ష్ స్కూల్స్ లో విద్యార్థులకు గీతా, ఖురాన్, బైబిల్ వంటి గ్రంధలను బోధించడం అభినందనీయం అన్నారు. దీంతో వారిలో ఐక్యత ఏర్పడుతుందన్నారు. అనంతరం లక్ష్ విద్యాసంస్థల అధినేత ముస్తాక్ అలీ మాట్లాడుతూ శశికుమార్ ప్రభావంతో చాలా మంది విద్యార్థులు సివిల్ సీర్వీస్ లో చేరారని తెలిపారు. ఉపాధ్యాయులే రేపటి పౌరులను తయారు చేస్తారనే నమ్మకంతో, ఆయన ఉపాధ్యాయ శిక్షణా సమావేశాలను నిర్వమించారని తెలిపారు. ప్రభావంతమైన బోధన, విద్యాపద్ధతలను భోధిస్తారని తెలిపారు. లక్ష్ విద్యాసంస్థల అధ్వర్యంలో ఐదవ బ్రాంచ్ అన్నారు. హైదరాబాద్లో రెండు బ్రాంచీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్లో 3 పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్స్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ పాటిస్తూ నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలపారు. విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థులకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బోధనతో పాటు ప్రయోగాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ఎంతో ఉపయుక్తమైన గ్రంథాలయం, ప్రయోగశాలలు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ పాఠశాల ద్వారా పిల్లలను నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే దిశగా సంపూర్ణ దృక్పథంతో విద్యా ప్రమాణాలను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను తీర్చేలా నెలకొల్పిన గ్రంథాలయం, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రయోగశాల ఉ న్నాయన్నారు. వీటితో పాటు విద్యార్థులకు స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి విజ్ఞాన సదస్సులు, ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారు.. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యేలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే విజయరమణరావు. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ,ట్రస్మా రాష్ట్ర గౌరవ సలహాదారులు యాదగిరి శేఖర్రావు, సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్రెడ్డి, ఐవీవై ఇంటర్నేషనల్ స్కూల్స్ అదినేత పసుల మహేష్ ట్రస్మా సురేందర్, లక్ష్ విద్యాసంస్థల అధినేత ముస్తాక్ అలీ . ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింగ్ ఇస్రో డాక్టర్. టీ.పీ.శశి కుమర్ పాల్గొన్నారు.

# వొడితల ప్రణవ్ బాబును విమర్శిస్తే సహించేది లేదు



జమ్మికుంట, మే 26 (ప్రజా జ్యోతి ) : హుజరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు రోజురోజుకు మలుపు తిప్పుతున్నాయి. రెండు రోజుల క్రితం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన కొంతమంది కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రణవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులను పార్టీ నుండి బహిష్కరించారు. రెండు రోజుల్లో జరిగిన ఈ పరిమాణాల పై నియోజకవర్గంలో భారీగా చర్చ జరుగుతుంది. ఈ చర్చకు తెర తీస్తూ బహిష్కృత నేతల పై ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి నాయకులు పొన్నగంటి మల్లయ్య పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఇల్లంతకుంట దేవాలయం మాజీ చైర్మన్ కోటి పాల్గొని మాట్లాడుతూ, మంచితనానికి మారుపేరుగా నిలిచిన ప్రణవ్ బాబును వారి కుటుంబ సభ్యులను కొంతమంది నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మే విధంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ టీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై వారి సూచన మేరకు ఇక్కడ పార్టీని పార్టీ నాయకులను అవమాన పడే విధంగా మాట్లాడుతున్నారని పత్తి కృష్ణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దగ్గర బహుమతులు తీసుకొని కాంగ్రెస్ పార్టీలో అలజడి సృష్టిస్తున్నారని వారందరినీ కూడా పార్టీ అధిష్టానం పార్టీ నుండి బహిష్కరించిందని ఇకపై వారికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధాలు లేవని వారిని తిరిగి పార్టీలోకి తీసుకోవడం జరగదని ఆయన అన్నారు. అనంతరం సీనియర్ నాయకులకు పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి వేరే పార్టీలో నుండి వచ్చిన నాయకులు కూడా నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నడుచుకుని పని చేస్తున్నామని కొంతమంది కావాలని పార్టీని ఇబ్బందులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ గెలుపు కొరకు కష్టపడి పని చేశామని ఆయన ఆదేశాల మేరకే ఉన్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా కలిసికట్టుగా పని చేశామని కొంతమంది అమ్ముడుపోయిన నాయకులు జెండాలు మార్చిన నాయకులు మాత్రమే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని ఉండాలని లేకపోతే ప్రజాక్షేత్రంలో వారికి సరైన గుణపాఠం నేర్పుతామని ఆమె అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు నడుచుకుంటారని ఎవరో చెబితే వినే పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు లేరని వారు అన్నారు. హైదరాబాదులో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన పని తాను చేసుకుంటుండగా స్థానిక నాయకులు కొందరు అతని వద్దకు వెళ్లి తప్పుడు సమాచారం అందిస్తూ అతనిని కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇకపై ఇలా జరిగితే సహించేది లేదని నాయకుడు అన్నారు. రాబోయే రోజుల్లో ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు నడుచుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తారని అంతే కాకుండా నామినేటెడ్ పదవుల్లో కూడా కష్టపడ్డ ప్రతి నాయకునికి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.